గాంధీ మార్గాన్ని అనుసరించాలి

జిల్లా వ్యాప్తంగా సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహబూబాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. జాతి పిత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలన్నారు. కార్యక్రమాల్లో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్


మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు


మహబూబాబాద్ రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న వైస్ ఎంపీపీ మల్లయ్యగౌడ్, తదితరులు


మరిపెడలో..


తొర్రూరులో..


కేసముద్రం: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


చిన్నగూడూరు: సమర్థ విద్యానికేతన్ పాఠశాలలో..


గార్ల మండల పరిషత్ కార్యాలయంలో..


డోర్నకల్‌లో..


కురవిలో..

క్లుప్తంగా

గడువు పెంపు

నెహ్రూసెంటర్: మానుకోట ప్రభుత్వ వైద్య కళాశాలకు మంజూరైన 14 ట్యూటర్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిపై జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా వివిధ శాఖల్లో నియామకం చేసేందుకు దరఖాస్తుల గడువు ఫిబ్రవరి 3వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. అనాటమి డిపార్ట్‌మెంట్‌కు 3పోస్టులు, ఫిజియాలజీ 4పోస్టులు, బయోకెమిస్ట్రీ 3పోస్టులు, ఫార్మాకాలజీ రెండు పోస్టులు, ఫోరెన్సిక్ రెండు పోస్టులు కేటాయించారన్నారు.

సంతకాల సేకరణ

మరిపెడ: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మరిపెడలోని ఠాగూర్ జూనియర్ కళాశాలలో సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. శేఖర్, ప్రకాష్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని సిగ్నల్ కాలనీకి వెళ్లే దారిలో నివాసం ఉండే రావుల సందీప్‌కు చెందిన ద్విచక్రవాహనం చోరీకి గురి కాగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ ఎస్సై కె.క్రాంతికిరణ్ సోమవారం తెలిపారు.

ఐకమత్యంతో ఉండాలి

నెహ్రూసెంటర్: యాదవులు ఐకమత్యంతో ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ అన్నారు. సోమవారం రాజుయాదవ్ మాట్లాడుతూ.. యాదవ మహాసభ సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈసమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నేతుల వెంకన్న, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్ పాల్గొన్నారు.

శంకుస్థాపన



గార్ల: గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ అన్నారు. సోమవారం మండలంలోని గోపాలపురం, జీవంజిపల్లి, పుట్టకోటలో రూ.7లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, సర్పంచ్‌లు బన్సీలాల్, భారతి, ఎంపీటీసీ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

దంతాలపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన దంతాలపల్లిలో చోటుచేసుకుంది. వివరాలు.. నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన ఉపేందర్ (26) ఈనెల 25న సాయంత్రం దంతాలపల్లికి బైక్‌పై వెళ్తుండగా బైకు అదుపు తప్పి కిందపడ్డాడు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. భార్య ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ సోమవారం తెలిపారు.

ముగ్గురికి గాయాలు

కేసముద్రం: ద్విచక్రవాహనదారుడు ప్రమాదవశాత్తు ఢీ కొట్టిన ఘటనలో ముగ్గురికి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోమటిపల్లి గ్రామ శివారు కోక్యాతండాకు చెందిన వీర్యా తన భార్యతో కలిసి మండల కేంద్రం నుంచి ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో కేసముద్రంవిలేజ్ దాటాక బైక్‌లో పెట్రోల్ అయిపోవడంతో వీర్యా బైక్‌ను నడిపించుకుంటూ ముందుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో భుక్యారాంతండా జీపీ శివారు అవుసలితండాకు చెందిన వాంకుడోతు క్రిష్ణ, జ్యోతి దంపతులు బైక్‌పై ఇంటికి వెళ్తుండగా, ప్రమాదవశాత్తు వీర్యా బైక్‌ను అదుపుతప్పి వెనక నుండి ఢీకొట్టారు. దీంతో వీర్యా, క్రిష్ణ, జ్యోతిలకు గాయాలు కాగా, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

ఆత్మహత్యాయత్నం

గార్ల: క్షణికావేశంలో ఓ వివాహిత పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన సోమవారం కేశోత్‌తండాలో చోటు చేసుకుంది. గార్ల మండలం కేశోత్‌తండాకు చెందిన బాదావత్ విమలను భర్త మందలించాడనే అక్కసుతో పురుగుమందును తాగింది. మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బయ్యారం: ఫిబ్రవరి 6, 7, 8 తేదీల్లో బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించనున్న ఆందోళన పోస్టర్లను సోమవారం బయ్యారంలో భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఆవిష్కరించారు. బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినయ్‌బాబు, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు: నిరుపేదల ఆరాధ్యుడిగా సీఎం కేసీఆర్ నిలిచారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లిలో మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అయూబ్‌పాషా, నాయకులు పిచ్చిరెడ్డి, లాలయ్య, రవి, తదితరులు ఉన్నారు.

పెద్దవంగర: సీఎంఆర్‌ఎఫ్ పేదల పాలిటవరమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో రూ.1.17 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ పాల్గొన్నారు.

చేయూత

బయ్యారం: ముస్తాఫానగర్ గ్రామానికి చెందిన షేక్ సోందు ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బాల్యమిత్రులు రూ.31వేలను సోమవారం అందజేశారు. మిత్రులు ఉపేందర్, సుమన్, ఖాసీం, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

గూడూరు: హోమియో వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని ప్రతీ ఒక్కరు హోమియో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రజిత అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం మండల హోమియో వైద్య ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ పూనెం యాకయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పనులు సకాలంలో పూర్తి చేయాలి


నెహ్రూసెంటర్: పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో చేపడుతున్న సీసీ నిర్మాణ పనులను మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీసీ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, బీఆర్‌ఎస్ నాయకుడు వెంకన్న, ఆర్టీసీ డీఎం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి నిర్మాణ పనుల పరిశీలన

మహబూబాబాద్ రూరల్: పట్టణంలో ఫిబ్రవరి 5వ తేదీన బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సోమవారం బొడ్రాయి నిర్మాణ పనులు, పరిసరాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, మాలె నాగేశ్వర్ రావు, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, స్థానిక కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, మార్నేని రఘు, కర్పూరపు గోపి, అనుమాల వెంకటేశ్వర్లు, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, పలు కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

'కంటివెలుగు'తో అంధత్వ నివారణ


కురవి: కంటి పరీక్ష చేయించుకుంటున్న జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి

కురవి: కంటివెలుగు కార్యక్రమంతో అంధత్వ నివారణ సాధ్యం అవుతుందని జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సూదనపల్లి శివారు బీబీనాయక్ తండా గ్రామంలో సర్పంచ్ బోడ శ్రీను ఆధ్వర్యంలో కురవి పీహెచ్‌సీ నేతృత్వంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, ఉపసర్పంచ్ భూక్య బుజ్జి, ఎంపీటీసీ అడిదెల దేవేందర్, డాక్టర్‌లు మౌనిక, శ్రీధర్, వార్డు సభ్యులు వీరన్న, పార్వతి, బాషింగ్, సుజాత పాల్గొన్నారు. కాగా గ్రామంలో వీధిలైట్లను ప్రారంభించారు.

కేసముద్రం: మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారం ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతి, కార్యదర్శి అనిత, వైద్యులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శ వార్డుగా మార్చేందుకు కృషి


పనులు పరిశీలిస్తున్న అజయ్‌సారథిరెడ్డి, తదితరులు

మహబూబాబాద్/నెహ్రూసెంటర్: 36వ వార్డును అన్నివిధాలా అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా మార్చేందుకు కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న అన్నారు. వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నాలుగు లక్షల వ్యయంతో నిర్మాణం చేస్తున్న రోడ్డు పనులను సోమవారం కౌన్సిలర్, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో దాస్యం రామ్మూర్తి, శ్యాం, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, పెరుగుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

పట్టణంలో ఈనెల 5వ తేదీన జరుగనున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమ పోస్టర్లను అజయ్‌సారథిరెడ్డి, కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న సోమవారం స్థానిక వార్డులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అన్వర్, భాషా, ఖాసీం, గౌస్, అలీఖాన్, శ్యాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఎగిరిన కాంగ్రెస్ జెండాలు


గూడూరు: పార్టీ జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు


డోర్నకల్: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌యాదవ్


కేసముద్రం: జెండా ఆవిష్కరిస్తున్న మహేందర్‌రెడ్డి

రాహుల్‌గాంధీ జోడో యాత్ర ముగింపును పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

– గూడూరు/కురవి/దంతాలపల్లి/నెల్లికుదురు/చిన్నగూడూరు/మరిపెడ/డోర్నకల్/కేసముద్రం/మహబూబాబాద్ రూరల్

అణచివేసే ప్రయత్నం తగదు

బయ్యారం: తరతరాలుగా ఏజెన్సీలో గిరిజనులతో మమేకమై జీవిస్తున్న గిరిజనేతరులను కొందరు గిరిజనులు అణిచివేసే ప్రయత్నం చేయటం తగదని గిరిజనేతర హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేరాల జలేంద్రాచారి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు. లీలాప్రసాద్, ఉపేందర్, బాబురావు, ఉప్పలయ్య, నారాయణ, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సూరయ్యగౌడ్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు సోమవారం బాధిత కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ క్వింటా బియ్యం అందజేశాడు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, మండల అధ్యక్షుడు ఉప్పలయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్‌కు నాంది

నెల్లికుదురు: నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్‌కు నాంది అని మాజీ ఐఏఎస్ అధికారి పీఎస్‌ఎన్ మూర్తి అన్నారు. మండలంలోని మునిగలవీడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూర్తిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, హెచ్‌ఎం గంగాధర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

దంతాలపల్లి: ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని రేపోని గ్రామంలో సీసీ రోడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి శైలజ, వైస్ ఎంపీపీ పద్మ, వెంకన్న, నాగిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

దుస్తుల అందజేత

మహబూబాబాద్ రూరల్: వాసవీ క్లబ్ మహబూబాబాద్ (హోం) నిర్వాహకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతాపని ఉపేందర్, భాగ్యలక్ష్మీ దంపతులకు నూతన దుస్తులు, నిత్యావసర వస్తువులు, 25కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేమిశెట్టి కిషోర్ కుమార్, క్లబ్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి పుల్లకండం ప్రభాకర్, సభ్యులు పాల్గొన్నారు.

అదనపు చార్జీలు వసూలు చేయొద్దు



నెహ్రూసెంటర్: ధర్నా నిర్వహిస్తున్న నాయకులు


గార్ల: సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ న్యూడెమొక్రసీ నాయకులు


బయ్యారం: సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు


మరిపెడ: విద్యుత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సామాన్య ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఏసీడీ, అదనపు చార్జీలను తక్షణమే రద్దు చేయాలని కోరతూ వివిధ సంఘాల నాయకులు సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

– నెహ్రూసెంటర్/దంతాలపల్లి/బయ్యారం/గార్ల/మరిపెడ

బస్సులు నడపాలంటూ రాస్తారోకో

కేసముద్రం: కేసముద్రం నుంచి తొర్రూరు, గూడూరు మండలాలకు ఆర్టీసీ బస్సులను నడపాలంటూ మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ), ఏఐసీటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో చేశారు. జిల్లా కమిటీ సభ్యులు బిచ్చానాయక్ మాట్లాడుతూ.. కోట్ల రూపాయాలతో తారురోడ్లు వేసి, ఆర్టీసీ బస్సులను నడపకపోవడం సరికాదన్నారు. కుమార్, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తూము అక్రమంగా తీస్తే కేసులు పెడతాం

గార్ల: గార్ల పెద్దచెరువు తూములను అక్రమంగా తీసిన వారిపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాము సోమవారం తెలిపారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బయ్యారం: మండలంలోని జగ్గుతండాలో నిర్వహిస్తున్న కోరం కనకయ్య ప్రీమియర్ లీగ్ ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను సోమవారం భద్రాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజారోహణం

డోర్నకల్: స్థానిక బ్యాంక్‌స్ట్రీట్‌లోని వేంకటేశ్వరాలయంలో జరుగుతున్న 16వ బ్రహ్మోత్సవ వేడుకల్లో సోమవారం ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా జరిగింది.

నేడు ఇంగ్లిష్ పోటీలు

మహబూబాబాద్ అర్బన్: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్, భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్టోరిటెల్లింగ్ స్పెల్ విజార్డ్ ఇంగ్లిష్ పోటీలు నేడు నిర్వహిస్తున్నట్లు ఎల్టా సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం, రామ్మోహన్ సోమవారం తెలిపారు.

శుభాకాంక్షలు

మరిపెడ రూరల్: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో అంబేడ్కర్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు బీచ్‌రాజ్‌పల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌ను, ఎల్లంపేటలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్రను సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎడెల్లి వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు పరశురాములు, గోల్కొండ వెంకన్న, పాల్గొన్నారు.

వేయింగ్ మిషన్ల అందజేత

మరిపెడ రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని నీలికుర్తి సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు అన్నారు. మరిపెడ మండలం నీలికుర్తి గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ సెంటర్లకు వేయింగ్ మిషన్లను సోమవారం అందజేశారు. అదేవిధంగా నేతావత్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచ్ కమిలి వేయింగ్ మిషన్లును అందజేశారు. కార్యదర్శి రాంమూర్తి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాణి, పాల్గొన్నారు.

అల్పాహారానికి విరాళం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసుల నిమిత్తం పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కుమారుడు, కోడలు ఎన్నారై సంకా సిద్ధాంత్ నవ్య దంపతులు సోమవారం రూ.10వేల చెక్కును విరాళంగా అందజేశారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం స్నేహలత, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిమాండ్‌కు తరలింపు

దంతాలపల్లి: మండలకేంద్రంలో కొద్దిరోజుల క్రితం మహిళను మోసం చేసి దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నర్సరావుపేట, ప్రకాష్‌నగర్, పల్నాడు జిల్లాకు చెందిన తుమ్మల ఉదయ్ కుమార్ మండల కేంద్రంలో గల ఏటీఎం సెంటర్ వద్ద మహిళను మోసం చేయగా మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

కేసముద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ధర్మన్న భవన్‌లో ఏఐఎస్‌ఎఫ్–2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు అశోక్‌స్టాలిన్, సీపీఐ మండల కార్యదర్శి శేఖర్, శరత్, పాల్గొన్నారు.

నీటిని వదలాలి

డోర్నకల్: డోర్నకల్ సమీపంలోని మున్నేరు వాగుకు సీతారామా ప్రాజెక్ట్ ద్వారా నీటిని వదలాలని బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్త రాంబాబు కోరారు. మున్నేరు వాగు వద్ద నిర్మిస్తున్న సీతారామా ప్రాజెక్ట్‌కు సంబంధించిన అక్విడేస్ట్ నిర్మాణ పనులనురైతులతో కలిసి పరిశీలించారు. రైతులు బిక్షం, రాంచంద్రు, ఉపేందర్, వీరభద్రం, సీతారాములు పాల్గొన్నారు.

బిర్యానీ పంపిణీ

డోర్నకల్: మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కె.రాజేశ్వర్, హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వై.నాగమణిపవన్ సహకారంతో ప్రత్యేక తరగతులలో పాల్గొంటున్న 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం రూ.3,500 అందించగా వెజిటబుల్ బిర్యానీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మరియామాణిక్యం, ఉపాధ్యాయులు రాజేశ్వర్, సునీల్, శ్యాంబాబు పాల్గొన్నారు.


అవగాహన సదస్సు

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో కుష్ఠు వ్యాధిపై స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్, ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, సర్పంచ్ మల్లయ్య ఉన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణకు కృషి

కురవి: కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలని లెప్రసీ, ఎయిడ్స్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో కుష్ఠు వ్యాధిపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, డాక్టర్లు విరాజిత, స్రవంతి, డిప్యూటీ పీఎంఓ ఎల్లయ్య పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



మహబూబాబాద్ రూరల్: ఉపాధ్యాయ వృత్తి అన్నివృత్తుల కన్నా మిన్న అని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు దేశబోయిన వెంకన్న అన్నారు. మండలంలోని అమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కవిత, తండ సదానందం, జనార్దన్, రమేష్, బాలాజీ, యుగేందర్, తరుణ్ పాల్గొన్నారు.

మర్యాదగా నడుచుకోవాలి

మరిపెడ రూరల్: మీసేవ కేంద్రాలలో కస్టమర్ల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదగా నడుచుకోవాలని మీ సేవ జేఏసీ రాష్ట్ర సభ్యులు భూక్య ప్రవీణ్‌నాయక్ మీ సేవ నిర్వాహకులకు సూచించారు. సోమవారం ఆయన మాట్లాడారు. వసంత్, తరుణ్, విజయ్, వంశీ పాల్గొన్నారు.